

గాలికుంటు నివారణ టీకాలు వేస్తున్న దృశ్యం

## గాలికుంటు టీకాలు సద్వినియోగం చేసుకోవాలి : శ్రీకాంత్‌రెడ్డి

**బెజ్జంకి, అగస్టు 17, ప్రభాతవార్త :** గాలికుంటు,లంపిస్కిన్ వ్యాధుల పట్ల పశుపెంపకదారులు అప్రమత్తంగా ఉండాలని మండల పశువైద్యాధికారి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గుగ్గిళ్ల, తిమ్మాయిపల్లి, వడ్లూరు గ్రామాల్లో పశువులకు డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి అధ్వర్యంలో టీకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పశువులకు గాలికుంటు వ్యాధి సోకడం వలన పాల సామర్థ్యం తగ్గుతుందని వ్యాధి తీవ్రత ఎక్కువైతే పశువులు చనిపోయే అవకాశముందన్నారు. పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా ముందుజాగ్రత్త చర్యగా ప్రభుత్వం ఉచితంగా టీకాలు పంపిణీ చేస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశువులను వ్యాధుల నుంచి రక్షించుకోవాలన్నారు. కార ్యక్రమంలో సర్పంచ్ సీతలక్ష్మీ, కవ్వ లింగారెడ్డి, నలువాల అనిత, పిఎసిఎస్ డైరెక్టర్ సీత భూమయ్య, పశువైద్య సిబ్బంది సత్యనారాయణ, వేణుగోపాల్, సృజన్, రఘు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ రైతు పక్షపాతి

**కోహేడ, అగస్టు 17, ప్రభాతవార్త :** సిఎం కెసిఆర్ రైతు పక్షపాతి అని కోహేడ పిఎసిఎస్ చైర్మన్ పెర్యాల దేవేందర్‌రావు అన్నారు. గురువారం అయన మాట్లాడుతూ కోహెడ్ పిఎసిఎస్ పరిధిలో 171 మంది రైతులకు రూ.1,09,52,154 రుణ మాఫీ ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణ మాఫీ చేసి మాట నిలుపుకున్నారని తెలిపారు. రైతులకు రుణ మాఫీ చేసిన సిఎం కెసిఅర్, మంత్రి హరీశ్‌రావు, హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌లకు పిఎసిఎస్ పాలక వర్గం పక్షన కృతజ్ఞతలు తెలిపారు.

## బీఆర్ఎస్ సర్కారు హయాంలో నిరుపేదలకు తీరని అన్యాయం

**బీజేపీ మండల అధ్యక్షులు వెంకటేశం**



తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

**కోహేడ, అగస్టు 17, ప్రభాతవార్త :** సర్కారు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేదలకు అందకుండా బిఅర్ఎస్ కార్యకర్తలకు, నాయకుల బంధువులకే అందుతున్నాయని దీంతో అర్హులైన నిరుపేదలకు తీరని అన్యాయం జరుగుతుందని మండల బిజెపి పార్టీ అధ్యక్షులు ఖమ్మంపల్లి వెంకటేశం అన్నారు. బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం మండల కేంద్రంలోని సాయిబాబా కమాన్ నుంచి ర్యాలీగా బయలు దేరి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలంతో పాటు డబుల్ బెడ్ రూం మంజూరు చేయాలన్నారు. స్వంత స్థలం ఉన్న వారు ఇళ్లు కట్టుకోవడానికి ఎలాంటి షరతులు లేకుండా గృహలక్ష్మీ పథకం వర్తింప చేయాలన్నారు. దళితులకు దళితబంధు, గిరిజనులకు గిరిజన బంధు, బీసీలకు బీసీ బంధు ప్రతి కుటుంబానికి అందించాలన్నారు. 57 యేండ్లు నిండిన ప్రతి ఒక్కరికి పెన్షన్, రేషన్ కార్డులేని కుటుంబాలకు రేషన్ కార్డులు అందివ్వాలన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతితో పాటు అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహాం అందించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, మధుకర్, రమేష్,శ్రీనివాస్, జగన్‌యాదవ్, శివకుమార్, వెంకటేష్, సత్యనారాయణరెడ్డి, శేఖర్, రమేష్, వెంకటేశ్వర్లు, రాజుచారి, లక్ష్మయ్య, సుమన్ యాదవ్,రాజిరెడ్డి శంకరయ్య, అజయ్ పాల్గొన్నారు.

## వీడియో, ఫొటోగ్రాఫర్స్ నూతన కార్యవర్గం ఎన్నిక



సమావేశంలో పాల్గొన్న వీడియో, ఫోటోగ్రాఫర్స్

**చేర్యాల, ఆగస్టు 17, ప్రభాతవార్త :** చేర్యాల మండల వీడియో, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని బుధవారం గౌరవ అధ్యక్షులు కూరపాటి మధుసూదన్, కద్దురి మహేందర్ రెడ్డిల అధ్యక్షతన ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గుడాల రాజు, ప్రధాన కార్యదర్శిగా ఇప్పకాయల పవన్, కోశాధికారిగా కోయినేని శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా కొంపల్లి శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా మేడబోయిన రాజు, సహాయ కోశాధికారిగా గుడ్ల రవి, కార్యవర్గ సభ్యులుగా వల్లూరి విజయ్, మాదాసు నరి ్సంగరావు, బుట్టి మురళిలు ఎన్నికయ్యారు.

## రాంపూర్ ఉన్నత పాఠశాలను పరిశీలించిన మండల విద్యాధికారి నీలకంఠం



రిజిష్టర్‌లను తనిఖీ చేస్తున్న ఎంఈవో నీలకంఠం

**కొల్చారం, ఆగస్టు17 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలను గురువారం మండల విద్యాధికారి నీలకంఠం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు రిజిష్టర్, ఉపాధ్యాయుల హాజరు రిజిష్టర్‌లను పరిశీలించారు. ఎఫ్ఎల్ఎన్ (తొలిమెట్టు) అమలును, రిజిష్టర్‌లను పరిశీలించారు. విద్యార్థుల గైర్హాజరు రిజిష్టర్‌లను అప్‌డేట్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**మహిళల ఆత్మరక్షణకు యోధ శిక్షణ**

ప్రజలను ఆలోజింపజేసే దిశగా సుప్రీంకోర్టు న్యాయవాది అరు కు మార్ జైస్వాల్ నిర్వహించే కార్యక్రమం యోధ మహిళా ఫైటర్ సెల్ఫ్‌డిఫెన్ ్స జాతీయ వర్క్ షాప్‌ను హైదరాబాద్‌లోని చాదర్‌ఘాట్‌లో ఆర్‌జి కెడియా డిగ్రీ పీజీ కళాశాలలో నిర్వ హించారు. ఈ సందర్భంగా అరున్ కుమార్ జైస్వాల్ మాట్లా డుతూ యోధ సెల్ఫ్ డిఫెన్స్ వర్క్ షాప్ దేశవ్యాప్తంగా నిర్వహించే కార్య క్రమమని దీనిలో సుమారు 200 మంది మహిళలు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రచారకర్తగా అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్ (జూనియర్) తైక్వాండో బ్లాక్ బెల్ట్ గ్రహీత వరుణ జైస్వాల్ ఉన్నారన్నారు.



ఆలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి

## కరణ్ గజేంద్ర భారతి మహారాజ్ ఆశ్రమ నిర్మాణానికి భూమి పూజ

**నారాయణఖేడ్, ఆగస్టు 17 ప్రభాతవార్త:** నారాయణఖేడ్ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న కరణ్ గజేంద్ర భారతి మహారాజ్ ఆశ్రమ నిర్మాణానికి గురువారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ కాశీనాథ్ మందిర భూమిలో కరణ్ గజేంద్ర భారతి మహారాజ్ ఆశ్రమ నిర్మాణానికి 1.20 ఒక ఎకరా ఇరవై గుంటల భూమిని కేటాయించి ఆశ్రమ నిర్మాణం కొరకు రూ.24 లక్షలు మంజూరు చేశారు. అనంతరం ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డికి పండరి నాథుని భక్తులు మేళతాళాలతో పండితులు పూర్ణకుంబంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మిబాయి రవీందర్‌నాయక్, సిర్గాపూర్ ఎంపీపీ అధ్యక్షులు జార మహిపాల్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ రుబినాబేగం నజీబ్, వైస్ ఛైర్మన్ ఆహార్ పరశురాం, కౌన్సిలర్లు మజీద్, కో ఆప్షన్‌సభ్యులు అంబాదాస్ పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్, మాజీ ఎ.ఎంసీ వైస్ ఛైర్మన్ బాసిత్, కరణ్ గజేంద్ర భారతి మహారాజ్,భక్త మండలి సభ్యులు వెంకటరమణరెడ్డి, సంజీవ్, నర్సింలు, దేవదాయ శాఖ అధికారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**సిర్గాపూర్‌లో..:** సిర్గాపూర్ మండల పరిదిలోని చందర్‌నాయక్ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని దేవిసింగ్ మహారాజ్ తండాలో ఎస్టీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి భూమి పూజ నిర్వహించారు. గురువారం తండాలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్టీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.5 లక్షలు ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి మంజూరు చేశారు. అనంతరం తండా సర్పంచ్, తండా వాసులు ఎమ్మెల్యేకు, ఎంబీఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ మహారెడ్డి రోషన్‌రెడ్డిలకు ఘనంగా పూలమాల శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంతోషి రాంసింగ్, నాయకులు వెంకట్‌నాయక్, పుల్‌సింగ్, లక్ష్మన్, దేవిదాస్, మారుతి, గోపాల్, అంబాజీ, తుకారాం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**మండల అధ్యక్షులు తప్పేటి సుధాకర్**



నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ గ్రామ కమిటీ సభ్యులు

**రాయపోల్,ఆగస్టు17 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ బలోపేలానికి నూతన కార్యవర్గం సభ్యులు కృషి చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు తప్పేటి సుధాకర్ అన్నారు.దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అదేశాల మేరకు గురువారం రాయపోల్ మండల పరిధిలోని పెద్ద అరేపల్లి, చిన్న మాసాన్‌పల్లి,టెంకంపేట,చిన్న అరేపల్లి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుధాకర్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. అనాజిపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మన్నె కృష్ణ,ఉపాధ్యక్షులుగా పల్లె పెంటయ్య, పెద్ద అరేపల్లి అధ్యక్షులుగా బాకి మల్లేశం, ఉపాధ్యక్షులుగా బుమల్ల సాయిబాబు, టెంకంపేటగ్రామ అధ్యక్షులుగా బయ్యారం స్వామిగౌడ్, ఉపాధ్యక్షులుగా మైసాని స్వామి, చిన్న అరేపల్లి అధ్యక్షులుగా ఎర్రోల్ల రాములు, ఉపాధ్యక్షులుగా ఎండీ సాజీద్‌లను ఎన్నుకున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షులు సుధాకర్ తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు దయాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మల్లేశం, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు యాదగిరి, సోషల్ మీడియా మండల అధ్యక్షులు రమేష్, యు వజన నాయకులు లక్ష్మారెడ్డి, బాబు, వెంకట్, నీల నర్సింలు, డాక్టర్ శ్రీనివాస్, కిరణ్, మాజి ఎంపీటీసీ జాని, మాజీ సర్పంచ్ మల్లేశం, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి

**-బిజెపి మండల అధ్యక్షులు గొల్లపల్లి వీరాచారి**



వినతి పత్రం అందిస్తున్న బిజెపి నాయకులు

**అక్కన్నపేట,ఆగస్టు17,ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టే ప్రతీ సంక్షేమ పథకం అర్హులందరికి అ ందించాలని బిజెపి అక్కన్నపేట మండల అధ్యక్షులు గొల్లపల్లి వీరాచారి అన్నారు.గురువారం రోజున మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం ఏర్పాటు చేశారు.అనంతరం ఎంపిడివోకు వినతి పత్రాన్ని అందజేసి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పథకాలు అర్హులకు అందడం లేదని ఆరోపించారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు గృహలక్ష్మి,బిసి బంధు, దళితబంధు, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు అర్హులకు కాకుండా బిఆర్ఎస్ నాయకులకు అందిస్తూ అర్హులకు ఇవ్వడం రాలేదని ప్రజలు స్పష్టంగా తెలియజేస్తున్నారన్నారు. నాయకులు, ప్రజాప్రతినిధులు కమిషన్ల ఇచ్చేవారికే సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వేణుగోపాల్‌రావు,నునావత మోహన్‌నాయక్,భూక్య సుధాకర్,కృష్ణ,రవికుమార్, లింగయ్య, సంపత్,గణేష్, సు మన్, రవికుమార్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



ఎంఈఒ కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

## సమగ్ర శిక్ష ఉద్యోగుల అరెస్ట్ అన్యాయం

**కొండపాక, ఆగస్టు 17, ప్రభాతవార్త** విద్యాశాఖ సమగ్ర శిక్షలో గత 15 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ ఉద్యోగులుగా పని చేస్తు్న్న మ బాధలను చెప్పు కొవడానికి వెళ్తె ఆరెస్ట్ చేయడం సరికాదని రాష్ట్ర జెఎసి నాయకుడు సురేందర్, జిల్లా అధ్యక్షుడు బాలకిషన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంఈఒ కార్యాలయం ముందు మండల అధ్యక్షకార్యదర్శులు అనిత, స్వప్నల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల జెఏసి ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన చలో (ఎస్‌పిడి) విద్యాశాఖ సందర్భంగా పోలీసుల ఆక్రమ ఆరెస్ట్ చేయడం సిగ్గు చేటన్నారు. ఉద్యోగుల బాధలు చెప్పుకొవడానికి వెళ్లితే అవకాశం ఇవ్వకుండా అక్రమంగా ఆరెస్ట్‌లు చేయడం బాధకరమన్నారు. ఉద్యోగులను క్రమబద్ధికరణకు ఆవకాశం లేనియేడల మినిమం టైమ్ స్కేల్‌కు ఎంటిఎస్‌లు అన్ని రకాలుగా అర్హులమన్నారు. ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా వేతనంతో కూడిన మెటర్నిటి సెలవులు ఇవ్వాలన్నారు. చనిపోయిన ఉద్యోగుల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వన్ని కోరారు. ఇట్టి నిరసన కార్యక్రమాన్ని అన్ని ఎంఈఒ కార్యాలయం ముందు, కేజిబివి పాఠశాలల ముందు నిరసన కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. ఎస్ఒ శ్రీమతి గౌతమి, నవిత, సావిత్రి, స్వప్న, మాలతి, మంజుల, కంప్యూటర్ టీచర్ స్వప్న, క్రాఫ్ట్ టీచర్ సుమలత, సమగ్ర శిక్ష ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం విఫలం : గురువారెడ్డి

**కొండపాక, ఆగస్టు 17, ప్రభాతవార్త** సంక్షేమ పథకాల అమల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిజెపి సీనియర్ నాయకుడు దారం గురువారెడ్డి అన్నారు. గురువారం బిజెపి మండల అధ్యక్షుడు మన్నెం శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో అర్హులైన నిరు పేదలకు సంక్షేమ పథకాలను అందించాలని డిమాండ్ చేస్తు కుకునూరుపల్లి, కొండపాక తహసీల్దార్ శ్రీనివాస్, అశాజ్యోతిలకు వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన నిరు పేదలకు పథకాలను అందించకుండా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తకే ఇస్తున్నారని ఆరోపించారు. దళిత బంధును ప్రజాప్రతినిధుల చేతి వాటం లేకుండానే పంపిణీ చేయడం లేదన్నారు. ఒకే దఫాలో దళిత బంధు, బిసి బంధు, గృహలక్ష్మి పథకాలను అర్హులైన పేద ప్రజలకు అందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎతున ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని నిలదిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కుడిక్యాల రాములు, వెంకట్ రాంరెడ్డి, గౌరారం క్రిష్ణ, షేర్ నరేందర్, నీల సత్యం, కూరెళ్ల నగేందర్‌రెడ్డి, బాషమైన ప్రశాంత్, తాటోజీ రమెష్, మల్లేశం, ప్రవీణ్‌గౌడ్, అంజనేయులు, నితిన్, మహేష్, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు పాడైన రోడ్లను వెంటనే పునరుద్ధరించండి



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్

**హుస్నాబాద్,ఆగస్టు17,ప్రభాతవార్త** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పాడైపోయిన రోడ్లను వెంటనే పునరుద్దరించాలని ఎమ్మెల్యే సతీష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం రోజున పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పంచాయతీ రాజ్,విద్యుత్‌శాక అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా పిఆర్ రోడ్లకు రూ 67కోట్లు మంజూరయ్యాయని మంజూరైన రోడ్లతో పాటు పాడైన రోడ్లు మరమ్మత్తులు చేయడంతో పాటు రోడ్లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.పట్టణ కేంద్రంలో నిర్మించిన ఇండోర్ స్టేడియాన్ని అధికారులు వెంటనే మున్సిపాలిటీకి అందజేయాలన్నారు. సెపెట్టంబరు 5వ తేదీన పట్టణంలోని సమీకృత భవనాల సముదాయంతో పాటు అక్కన్నపేట మండలం మల్లారం గ్రామంలో మంజూరైన సబ్ స్టేషన్ పనులను ప్రారంభిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా జడ్పి చైర్మెన్ మారంపల్లి సుధీర్‌కుమార్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం బహిరంగ సభను విజయవంతం చేయాలి

**మెదక్ అర్బన్, ఆగస్టు17 ప్రభాతవార్త:** ఈ నెల 23వ తేదీన మెదక్‌కు విచ్చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు జన సమీకరణ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. అందులో భాగంగా గురువారం మెదక్ పట్టణ ఇంచార్జి, సిద్దిపేట మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, పార్టీ పట్టణ అధ్యక్షులు గంగాధర్, మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్ ఆధ్వర్యంలో గురువారం 1వ వార్డు ఔరంగాబాద్, 2, 3వ వార్డు అవుసులపల్లిలో పలు కుల సంఘాల నాయకులతో, ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి కేసీఆరన ప్రభుత్వ సంక్షేమ ఫలాలు, పథకాల గురించి తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ సభ విజయవంతం దిశగా కృషి చేయాలని మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్ కోరారు. మున్సిపల్ కౌన్సిలర్లు భీమరి కిషోర్, కొట్టాల విశ్వరం, కొర్వి వేదవతి రాములు, జయరాజు, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఉమర్, నాయకులు రాగి అశోక్, లింగారెడ్డి, సంగెపు రాజు, లక్ష్మీనారాయణ, దుర్గేందర్, నరహరి, రవి, లక్ష్మణ్, రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

## అల్లాదుర్గం గ్రంథాలయ లైబ్రేరియన్ గుండెపోటుతో మృతి

**అల్లాదుర్గం,ఆగస్టు17 ప్రభాతవార్త:** అల్లాదుర్గం గ్రంథాలయంలో లైబ్రేరియన్‌గా విధులు నిర్వహిస్తున్న గంధం లక్ష్మయ్య (55) గుండెపోటుతో మృతి చెందారు. 15 సంవత్సరాలుగా అల్లాదుర్గం గ్రంథాలయంలో అవుట్సో ర్సి ంగ్ లైబ్రేరియన్‌గా విశిష్ట సేవలందిస్తూ విధులు నిర్వహిస్తూ అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ ఉండే లక్ష్మయ్య గురువారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మరణవార్త విన్న అల్లాదుర్గంలో విషాదచాయలు అలుముకున్నాయి. టేక్మాల్ మండలం వేల్పుగొండ గ్రామానికి చెందిన లక్ష్మయ్య నిత్యం అల్లాదుర్గం గ్రంథాలయంలో విధులు నిర్వహించేందుకు వస్తుంటాడు. ఇక్కడ పనిచేసిన 15 సంవత్సరాలలో మంచి పేరుప్రతిష్ఠలు సంపాదించుకున్నారు. లక్ష్మయ్య మృతి ఎంతో బాధాకరమైన విషయమని పలువురు పేర్కొన్నారు.

## ఆపదలో అండగా ఉన్న ఆవుల రాజిరెడ్డికి న్యాయం చేయాలి

**మాజీ ఎంపిపి గండి యాదాగౌడ్**

**కౌడిపల్లి/నర్సాపూర్, ఆగష్టు 17, ప్రభాతవార్త:** ఆపదలో సమయంలో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డికి న్యాయం చేయాలని మాజీ ఎంపిపి గండియాదాగౌడ్ అన్నారు. తెలంగాణ ఉద్యమాల్లో 1200 మంది విద్యార్థుల బలవన్మారణాలను చూసి చలించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చినప్పటికి కేసీఆర్ మాయమాటలకు లొంగిన తెలంగాణ ప్రజలకు టిఆర్ఎస్/బిఆర్ఎస్‌కు ప్రభుత్వ పాలన పగ్గాలను అప్పగించిన సమయంలో ఉన్న కాస్తా కా ంగ్రెస్ 7 మంది ఎమ్మెల్యేలను కెసిఆర్ తన పాల క పక్షంవైపు తిప్పుకొగా, సామాన్య కాంగ్రెస్ కార్యకర్తకు అండగా పెద్ద దిక్కుగా ఏ ఒక్క నాయకులు, మాజీ మంత్రులు లేకపాగా పార్టీ క్షీణించింది. ఆలాంటి ఆపద కా లంలో పార్టీకి టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి అండగా నిల్చి సామాన్య కార్య కర్తకు ధైర్యం నింపిన వ్యక్తికి పార్టీ అధిష్ఠానం సముచిత స్థానం కల్పించి, ఎమ్మె ల్యే టికెట్‌ను సైతం ఖరారు చేయాలని కౌడిపల్లి మాజీ ఎంపిపి గండి యాదాగౌడు డి మాండ్ చేశారు. బుధవారం నాడు ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతు ఉద య మాల సమయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన ్న సునీతారెడ్డి తెలంగాణ రా ష్ట్రం ఏర్పాటు జరిగిన తర్వాత తెలంగాణలో జరిగిన మొట్టమొదటి ఎన్నికల్లో టిఆర్ ఎస్/బిఆర్ఎస్ అభ్యర్థి చిలుముల మదన్‌రెడ్డి చేతులో ఘోర పరాజయం పొందినట్లు ఆయన తెలిపారు. రెండవ సారి 2018 సంవత్సరంలో నిర్వహించిన ఎమ్మె ల్యే ఎన్నికల్లో సునీతారెడ్డి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చిలుముల మదన్ రెడ్డికి 40 వేల పైచిలుకు మోజార్టీ రాగా ఘోరంగా ఓటమి పాలైంది. రెండవ సారి అసెంబ్లీ సిఎం కెసిఆర్ ప్రతిపక్షం లేకుండా చేయగా, కింది సా ్థయి కాంగ్రెస్ కార్యకర్తలకు గాని, మాజీ ప్రజా ప్రతినిధులకు, సినియర్ నాయకులకు ఏలాంటి సమాచారం ఇవ్వకుండానే మాజీ మంత్రి సునీతా రెడ్డి గులాబీ కండువా కప్పుకొని కారు ఎక్కెసి, నేడు మహిళ కమిషన్ చైర్ పర్సన్ పదివిలో కొనసాగుతున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస పార్టీని పట్టించుకోనె నాథుడు లేని సమయంలో వెల్దుర్తి మాసాయిపేటకు చెందిన ఆవుల రాజిరెడ్డి కార్య కర్తలకు అండగా ఉంటూ, నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో సామాజిక సంఘ సేవ కార్య క్రమాలు చేసి, ఆపదలో ఉన్న వారికి తన తొచినంత ఆర్థిక సహాయం అందించి అదుకోవడం మూలంగానే రెండవ సారి రాష్ట్రం లో జరిగిన ఎంపిటీసి, సర్పంచ్ ఎన్నికల్లో టిఆర్ఎస్‌కు దీటుగా పోటీఇచ్చిన ప్రతి చోట 40నుండి 50శాతం సీట్లను సంపాదించుటలో తాను విశేష కృషి చేసినట్లు ఆయన తెలిపారు. ఇంత చేసిన ఆవుల రాజిరెడ్డి నియోజక స్థానికుడు అయ్యినందున రేపు జరుగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఆవుల రాజిరెడ్డికి అధిష్ఠానం సముచిత న్యా యం కల్పించి, ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ఖరారు చేస్తే గెలుపు పొందడానికి అవకా శాలు మొండుగా ఉన్నాయని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఈయన తోపాటు మండల పార్టీ అధ్యక్షులు పట్లోరి శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు ధన్‌సింగ్, నాయకులు పాషా, పర్వతాలు, రాములు, సత్యాగౌడులతోపాటు అధిక సంఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



మహిళలకు ధృవీకరణపత్రాలు అందజేస్తున్న దృశ్యం

## కుట్టు మీ జీవితాలకు తొలి మెట్టు

**హుస్నాబాద్‌టౌన్, ఆగస్టు 17,ప్రభాతవార్త :** కుట్టుశిక్షణఅనేది మహిళల జీవితాల్లో ఆ కుటుంబానికి ఓ తొలిమెట్టుగా నిలుస్తూ ఆర్థిక స్వాలంభనకు తోడ్పడుతుందని సన్‌షైన్ గ్రామీణాభివృద్ధి సంఘం వ్యవస్థాపకులు చెప్యాల శ్రీదేవిశ్రీనివాస్,వ్యవస్థాపకులు కృష్ణవేణి కౌమాద్రి వ్యాఖ్యానించారు.ఈ సందర్భంగా వారు ఆగస్టు15న శిక్షణ ముగించిన వారికి సంస్థకు సంబంధించిన ధృవీకరణపత్రాలను అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళల జీవితాల్లో ఇలాంటి శిక్షణలు వారిని వాళ్ళ కాళ్ళపై నిలబడి తమ కుటుంబాన్ని పోషించుకునే అవకాశం దక్కి ఇంట్లో తమ కుటంబానికి చేదోడువాదోడుగా నలిచే అవకాశం దక్కుతుందన్నారు.ఇలాంటి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు మహిళలకు పిలుపునిచ్చారు.

## ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చండి ముఖ్యమంత్రి సారూ..



తహసీల్ కార్యాలయం వద్ద బైఠాయించి ధర్నా చేస్తున్న బిజెపి

**హుస్నాబాద్,ఆగస్టు17,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ బుధవారం హుస్నాబాద్ మండల తహసీల్ కార్యాలయం వద్ద బైఠాయించి ధరా ్న చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర కార్యవర్గసభ్యులు బొమ్మ శ్రీరాంచక్రవర్తి,కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిలు మాట్లాడుతూ తెలంగాణలో రాష్ట్రంలోకి అధికారపీఠమెక్కిన కెసిఆర్ ఎన్నికలకు ముందు డబుల్‌బెడ్‌రూంఇళ్ళపై కమ్మటికథలు చెబుతూ ప్రజలను నమ్మించి నట్టేట ముంచాడని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అలానే ఇంకా ఎన్నో కథలను చిలువలుపలువలుగా చెప్పి చుక్కలు చూపించాడని వారు ఎద్దేవా చేశారు.దళతులకు దళితబంధు, దళితులకు మూడెకరాల భూమి,గిరిజనులకు గిరిజనబంధు, ఇపుడేమో బలహీనవర్గాల ప్రజలకు బిసిబంధు అంటూ కొత్త నాటకానికి తెరతీసాడని మండిపడ్డారు.మళ్ళీ ఇవన్నీ కొనసాగింపు పథకాలని అందమైన కహానీలు అల్లుతున్నారని ఎద్దేవా చేశారు.తక్షణమే బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చుతూ ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బొమ్మ శ్రీరాంచక్రవర్తి, కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి,బొమ్మగాని సతీష్, దొడ్డి శ్రీనివాస్, కందుకూరి సతీష్,చెక్కబండి విద్యాసాగర్‌రెడ్డి,బోనగిరి రవి, బొమ్మగాని రవిందర్‌గౌడ్ పాల్గొన్నారు.

## గిరిజనబంధు అమలుకై ప్రత్యక్షపోరాటాలకు సిద్ధం

**గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు భీమాసాహెబ్**

**హుస్నాబాద్,ఆగస్టు17,ప్రభాతవార్త :** తెలంగాణ ముఖ్యమంత్రి ప్రకటించినట్లుగా తక్షణమే గిరిజనబంధును అమలు చేస్తూ జివోను జారీ చేయాలని గిరిజనసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు భీమాసాహెబ్ డిమాండ్ చేశారు.ఈ మేరకు హుస్నాబాద్‌లో విలేఖరులతో మాట్లాడుతూ గత సెప్టెంబర్‌లో ప్రకటించి పదిమాసలు గడుస్తున్నా ఇంతవరకు ఆ పథకం అతీగతీ లేదని భీమాసాహెబ్ మండిపడ్డారు.ఈ క్రమంలో ఇలాంటి ఎన్న పథకాలను తెలంగాణలో ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి అమలు చేస్తూ గిరిజనులను ద్రోహం చేస్తున్నాడని దుయ్యబట్టారు.ఈ గిరిజనబంధు విషయంలో గిరిజనులు అంతా ఏకమై ప్రత్యక్షపోరాటాలకు సిద్దమౌతున్నారని భీమాసాహెబ్ హెచ్చరించారు శివరాజ్, బానోతు వెంకటేష్‌నాయక్, యాదగిరినాయక్, రవినాయక్, రమేష్‌నాయక్, రాజునాయక్ ఉన్నారు.

## లక్ష రూపాయల విరాళం అందజేత



విరాళం అందజేస్తున్న జెడ్పీటీసీ సభ్యులు మహేష్‌గుప్త

**శివ్వంపేట, ఆగస్టు17 ప్రభాతవార్త:** దేవుళ్లపై ఉన్న భక్తి స్వభావంతో శివ్వంపేట మండలానికి చెందిన ఇద్దరు ప్రజాప్రతినిధులు ఓ దేవాలయం నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం అందజేసిన ఉదార స్వభావమిది. వివరాల్లోకి వెళితే వెల్దుర్తి మండలం శేరిలా గ్రామంలో నిర్మించతలపెట్టిన శ్రీ కేతకి భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయాన్ని స్థానికులు నిర్మించ తలపెట్టిన విషయం తెలసిందే. ఈ మండలానికి చెందిన ముఖ్య నాయకులను కలిసిన అక్కడి దేవాలయ నిర్వాహకులు స్థానిక ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్తలను సాధరంగా కలవడం జరిగింది. వారిని ఆహ్వానించిన ఎంపీపీ హరికృష్ణ, జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్తలు వారి కోరికను కాదనకుండా ఇద్దరు కలిసి లక్ష రూపాయల విరాళాన్ని ఆ దేవాలయం నిర్మాణానికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శేరిలా గ్రామ దేవాలయం నిర్వాహకులు మాట్లాడుతూ శివ్వంపేట ఎంపీపీ హరికృష్ణ, జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్తలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం

**కొల్చారం, ఆగస్టు17 ప్రభాతవార్త:** కైలాష్ సత్యర్థి ఫౌండేషన్ సహకారంతో కార్పెడ్ స్వచ్ఛంద సస్థ ఆధ్వర్యంలో మండల పరిధిలోని అప్పాజిపల్లి గ్రామంలో సోషల్ మొబిలైజర్ సత్యనారాయణ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బాలల హక్కులు, బాల్య వివాహాలు, బలల అక్రమ రవాణా పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బాలలకు ఐక్య రాజ్య సమితి ఒప్పందం ప్రకారం 54 హక్కులు ఉన్నాయని, ఈ హక్కులను నాలుగు భాగాలుగా విభజించారని, అవి జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, పాల్గొనే హక్కు, అభివృద్ధి చెందే హక్కులు అని సత్యనారాయణ వివరించారు. బాల్య వివాహాల వల్ల మానసిక, శారీరక అభివృద్ధి లేకపోవడంతో అనారోగ్య పరిస్థితులకు దారి తీస్తుందని తెలిపారు.ప్రధానోపాధ్యాయులు నారాయణ, రాజు, సతీష్, అనురాధ, అరుణ, అపర్ణ, అంగన్వాడీ టీచర్ పద్మావతి, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.





విద్యార్థులకు రాగి జావ పంపిణీ చేస్తున్న దృశ్యం

## ఎనగండ్ల పాఠశాలలో విద్యార్థులకు రాగి జావ పంపిణీ

**కొల్చారం, ఆగస్టు17 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎనగండ్ల గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో గురువారం విద్యార్థినీ, విద్యార్థులకు రాగి జావను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ చిలుక నర్సింలు, ప్రధానోపాధ్యాయులు వెంకటరాజు, ఉపాధ్యాయులు కరుణాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయం ముందు బీజేపీ నాయకుల నిరసన



ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

**కొల్చారం, ఆగస్టు17 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాల క్రితం ఇచ్చిన ఎన్నికల హామీలను నెరవేర్చకుండా ప్రజలకు దగా చేస్తుందని నిరసిస్తూ గురువారం మండల కేంద్రమైన కొల్చారంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు బీజేపీ నాయకులు బైఠాయించి ధర్నా నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి సంగసాని సురేష్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు పాపగారి రమేష్‌గౌడ్, మండల బీజేపీ అధ్యక్షులు పాతూరి దయాకర్‌గౌడ్‌లు మాట్లాడుతూ నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు, దళితులకు మూడెకరాల భూమి, దళితబంధు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, రైతులకు ఉచిత ఎరువులు అందించాలని డిమాండ్ చేశారు. మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలని, పోడు భూముల సమస్యలను పరిష్కారించిన తరువాతే ప్రజలను ఓటు అడగాలన్నారు. లేదంటే ప్రజలు తగిన బుద్ధి చెపుతారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి సంగసాని సురేష్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు పాపగారి రమేష్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు పాతూరి దయాకర్‌గౌడ్, నాయకులు శ్రీకాంత్‌గౌడ్, కృష్ణ, హరీష్, రవికాంత్, వెంకటేశం, నాగరాజుగౌడ్, శివ, మురళి, సిద్ధిరామిరెడ్డి, పూల్‌సింగ్, శ్రీధర్, మహేష్, సత్యనారాయణ, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## నాటిన మొక్కలను సంరక్షించాలి : ఎంపీడీవో గణేష్‌రెడ్డి

**కొల్చారం, ఆగస్టు17 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి, కిష్టాపూర్, రాంపూర్ తదితర గ్రామాల్లో మెదక్-హైదరాబాద్ జాతీయ రహదారికి ఇరు వైపులా గురువారం ఎన్ఆర్ఈజీఎస్ ఆధ్వర్యంలో ఉపాధి కూలీల చేత మొక్కలు నాటించడానికి కొల్చారం ఎంపీడీవో గణేష్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గణేష్‌రెడ్డి మాట్లాడుతూ మొక్కలను నాటడమే కాకుండే వాటిని సంరక్షించే బాధ్యత ఆయా గ్రామాల కార్యదర్శులు తీసుకోవాలన్నారు. మొక్కలకు నీటిని అందించాలని, రక్షణ కోసం ట్రీగార్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో మహిపాల్‌రెడ్డి, ఆయా గ్రామాల కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూ బాధితుల ఆందోళన



తమ పట్టా భూమిని చూపిస్తున్న భూ యజమానులు

**శివ్వంపేట, ఆగస్టు17 ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన శివ్వంపేటలోని గిరిజన బాలర హాస్టల్ గురించి ప్రహరీ గోడ నిర్మిస్తున్నారు. ఇదిలా ఉండగా స్థానికులైన స్వర్గీయ పంబాల సత్తయ్యకు చెందిన సర్వే నెంబర్ 73లో 34 గుంటల భూమి హాస్టల్ ప్రక్కన ఉన్నట్లు రికార్డుల్లో ఉంది. తమకు సమాచారం ఇవ్వకుండా తమ వంశం సంపాదించిన భూమిని ప్రభుత్వ గిరిజన బాలుర హాస్టల్ కోసం అధికారులు ఆధీనంలోకి తీసుకొని ప్రహరీ గోడ నిర్మిస్తున్నారని వారు ఆందోళన చేస్తున్నారు. ఈ విషయాన్ని తాము కూడా కోర్టు దృష్టికి తీసుకెళ్లామని, ప్రహరీ గోడను నిలుపుదల చేయాలని కోర్టు కూడా ఆదేశాలు ఇచ్చిన కాపీని విలేకరులకు బాధితులు గురువారం చూపించారు. ఈ సందర్భంగా భూ యజమానులు పంబాల వెంకటేష్, రవిలు మాట్లాడుతూ సంవత్సరాల తరబడి ఈ భూమి తమ ఆధీనంలో ఉందని, అధికారులు కావాలని తమ భూమిని లాక్కొని ప్రహరీ గోడ నిర్మిస్తున్నారని వారు ఆరోపించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌తో పాటు డీపీవో పూర్తి విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని పంబాల వెంకటేష్, రవిలు విజ్ఞప్తి చేశారు.

## ఏదుల్లాపూర్ గ్రామ పంచాయితీకి అభినందనల వెల్లువ

**శివ్వంపేట, ఆగస్టు17 ప్రభాతవార్త:** శివ్వంపేట మండలం ఏదుల్లాపూర్ గ్రామ పంచాయితీ పాలకవర్గం ఏర్పాటు జరిగిన నాలుగున్నర సంవత్సరాల కాలం జరిగిన సందర్భంగా ఇటీవల ఆ గ్రామంలో ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, తహశీల్దార్ శ్రీనివాస్‌చారి, ఎంపీడీవో నవీన్‌కుమార్, ఎస్ఐ రవికాంతరావులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జిల్లాలోనే ఏదుల్లాపూర్ గ్రామ పంచాయితీ ఆదర్శంగా నిలవడం అభినందనీయమని వక్తలు సర్పంచి కీర్తన హనుమంతరావును ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి కల్లూరి పాండురంగం, మాజీ సర్పంచులు కల్లూరి వెంకటేష్, సునందరెడ్డి, గ్రామ పంచాయితీ కార్యదర్శి రాఘవేంద్ర భట్టాచార్య, గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాకు అనూహ్య స్పందన

**మెదక్ అర్బన్, ఆగస్టు17 ప్రభాతవార్త:** మెదక్‌లో ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు అనూహ్య స్పందన లభించింది. గురువారం జిల్లా కేంద్రం మెదక్ పట్టణంలోని సాయి బాలాజీ గార్డెన్స్‌లో జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో 70 కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించగా, వేలాది మంది నిరుద్యోగులు హాజరయ్యారు. నియోజకవర్గంతో పాటు పలు ప్రాంతాలకు చెందిన యువతీ, యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భారీగా నిరుద్యోగులు తరలిరావడంతో గార్డెన్స్ నిరుద్యోగులతో కిక్కిరిసిపోయింది. ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు ఆఫర్ లెటర్లను ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ జాబ్ మేళాకు తరలి వచ్చిన నిరుద్యోగులకు వారి అర్హతల ఆధారంగా ఉద్యోగాలు కల్పిస్తామని తెలిపారు. 70 కంపెనీలలో 4 వేల మందికి ఉద్యోగాలు కల్పించేందుకు కంపెనీలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. నిరుద్యోగుల స్పందన చూస్తే ప్రతి ఆరు నెలలకు ఒకసారి జాబ్ మేళా నిర్వహించేందుకు కృషి చేస్తానని తెలిపారు.



# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే పిఆర్‌టియు లక్ష్యం

## జిల్లా పిఆర్‌టియు గౌరవాధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి

**మిరుదొడ్డి, అగస్టు 17, ప్రభాతవార్త :** ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల సమస్యలు త్వరలోనే పరిష్కారానికి నోచుకుంటాయని టిఎస్ పిఆర్‌టియు జిల్లా గౌరవాధ్యక్షులు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి అన్నారు. ఉమ్మడి మిరుదొడ్డి మండల శాఖ అధ్వర్యంలో గురువారం మండల కేంద్రంతో పాటు కేజీబీవీ, మోడల్ స్కూల్, మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో టిఎస్ పిఆర్‌టియు సభ్యత్వాలు సేకరించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ 30 శాతం ఐఆర్ ప్రకటించాలన్నారు. ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి అధ్వర్యంలో ఉపాధ్యాయులకు మెరుగైన ఐఆర్‌తో పాటు పిఆర్‌సి వచ్చేటట్లు పిఆర్‌టియు కృషి చేస్తుందన్నారు. కేజీబీవీ సిబ్బందికి కనీస వేతనం అమలయ్యేలా మోడల్ స్కూల్ సిబ్బందికి బదిలీలు జరిగేలా ప్రత్యేక చొరవ తీసుకోవడం జరుగుతుందన్నారు. పిఆర్‌టి యులో సభ్యత్వం తీసుకోవడానికి ఉపాధ్యాయులు ఉత్సహంతో ముందుకు వస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో పిఆర్‌టియు నాయకులు సిద్ది వెంకటేష్, కనకారెడ్డి, సోమగారి నాగిరెడ్డి, రాజిరెడ్డి, తలారి ఎల్లేష్, కొండం శ్రీకాంత్‌రెడ్డి, రాజేందర్, చంద్రారెడ్డి, మహేం దర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



టిఎస్ పిఆర్‌టియు సభ్యత్వం సేకరిస్తున్న దృశ్యం

# సిఎం సభకు భారీగా జనాలను తరలించాలి

## మండల ఇంచార్జి నూనె కుమార్ యాదవ్



కౌడిపల్లి మండల బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమీక్షా సమావేశంలో ప్రసంగిస్తున్న మండల ఇంచార్జి నూనె కుమార్ యాదవ్

**కౌడిపల్లి, ఆగష్టు 17, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సిఎంగా ముచ్చగా మూడవ సారి కేసిఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలంటే ప్రతి కార్యకర్త మన ప్రభుత్వం చేసిన అభివృద్ధి విషయాలను జనాలకు అర్థమైయే విధంగా అవగహన కల్పించాల్సిన గురుతర బాధ్యత ప్రతి బిఆర్ఎస్ ముఖ్య నాయకులపై ఉందని మండల బిఆర్ఎస ఇంచార్జి నూనె కుమార్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం నాడు మండల కేంద్రమైన కౌడిపల్లిలో స్థానిక ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సార రామాగౌడు అధ్యక్షత ఎమ్మెల్యే స్వగృహంలో ముఖ్య కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్య కర్తలను ఉద్దేశించి ఇంచార్జి నూనె కుమార్ యాదవ్ మాట్లాడుతు మండలం నుండి కనీసం ఐదు వేల మందిని ఈ నెల 23వ తేదీన మెదక్ కలెక్టర్ కార్యాలయం ప్రారంభోత్సవంకు తరలించాలన్నారు. ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు గ్రామంలో బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి పనులపై అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. రైతులకు రైతు బంధు, రైతు భీమా, రైతు రుణమాఫీ, గృహలక్ష్మి, కళ్యాణ లక్ష్మి తదితర వాటిపై ప్రతిపక్ష పార్టీలు ప్రశ్నించే ఆవకాశాం ఇవ్వకుండా అన్ని సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత బిఆర్ఎస్‌దేనని తెలియ జేయాలని ఆయన అన్నారు. అనంతరం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సార రామాగౌడు మాట్లాడుతు మచ్చలేని మహారాజుగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి గడిచిన 9 యేండ్లు లబ్ధిదారుల సం క్షేమం కోసమే కృషి చేసినట్లు ఆయన తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీల నాయకులు ఎన్ని జిమికులు చేసిన వారికి ఏమాత్రం భయపడకుండా బిఆర్ఎస్ పార్టీ బలోపేతంకు కార్యకర్తలు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వచ్చే ఎన్నికల్లో ముచ్చటగా మూడవ సారి ఎమ్మెల్యేగా చిలుముల మదన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ నెల 23 వ తేదీన మెదక్‌లో నిర్వహించబోయే బహిరంగ సమావేశంకు మన మండలం నుండి 5-10 వేల మంది కార్యకర్తలను తీసుకెళ్లటా నికి ప్రజా ప్రతినిథులు, గ్రామ అధ్యక్షులు, సోషల్ మిడి యా ప్రతినిథులు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు కౌడిపల్లి ఎంపిపి దలావత్ రాజు నాయక్, ఎంపిటీసిల ఫోరమ్ అధ్యక్షులు గుంజరి ప్రవీన్ కుమార్, ఎంపిటీసిలు, సర్పంచులు, ఆయా గ్రామాలకు చెందిన పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కేతోజి వినోద్‌చారి

## దొంగతనం నెపంతో చిత్రహింసలకు గురిచేయడం ముమ్మాటికీ నేరమే : బిఎస్పీ గజ్వేల్ ఇన్‌ఛార్జి వినోద్‌చారి

**గజ్వేల్, ఆగష్టు 17 (ప్రభాతవార్త):** దొంగతనం నెపంతో పద్మశాలి అమ్మాయిని చిత్రహింసలకు గురిచేయడం ముమ్మాటికీ నేరమేనని గజ్వేల్ నియోజకవర్గ బహుజన సమాజ్ పార్టీ ఇన్‌ఛార్జి కేతోజి వినోద్‌చారి అన్నారు. గురువారం గజ్వేల్ పట్టణంలో విలేకరులతో మాట్లాడుతూ జనగాం జిల్లా పాలకుర్తి మండలంలోని చెన్నూరు గ్రామానికి చెందిన మైనర్ బాలికపై దొంగతనం చేసిన నేరము మోపి అదే గ్రామానికి చెందిన పెత్తందారులు, ఆధిపత్య వర్గాలకు చెందిన వారు కలిసి చిత్రహింసలకు గురిచేయడం సరైందికాదన్నారు. దొంగతనం మోపి తాళ్ళతో చెట్టుకు కట్టివేసి కళ్ళలో కారం చల్లి చిత్రహింసలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. అమ్మాయిపై నిందలు మోపిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. దొంగతనం చేసినట్లు తెలిస్తే పోలీసులకు అప్పజెప్పాలని, చట్టాన్ని చేతులోకి తీసుకొని అమ్మాయిని చిత్రహింసలు చేయడం నేరమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కొండనోళ్ళ నరేష్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కాన్గుల రమణాకర్, కార్యదర్శి కోట మహేందర్, ఈసీ మెంబర్ ఆశని కనకప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులకు భూమిపూజ చేసిన ఏఎంసి చైర్మన్

**గజ్వేల్, ఆగష్టు 17 (ప్రభాతవార్త):** దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను సిఎం కెసిఆర్ అమలు చేస్తున్నారని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం గజ్వేల్ మండలంలోని అహ్మదీపూర్ గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌దే అన్నారు. బిజెపి, కాంగ్రెస్ ఇతర ప్రతిపక్ష పార్టీలకు ఓట్లు అడగడానికి కూడా అవకాశం లేకుండా అన్ని రంగాలలో అభివృద్ధి చేశారన్నారు. గత పది సంవత్సరాల క్రితం అహ్మదీపూర్ గ్రామం అభివృద్ధికి దూరంగా ఉండేదని, రాష్ట్రం ఏర్పడిన తర్వాత సిఎం కెసిఆర్ పాలనలో అహ్మదీపూర్ గ్రామం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చాడ నవీన శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు మద్ది, ఎంపిటిసి ఆనందం, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్‌గౌడ్, గ్రామ అధ్యక్షుడు నిజామొద్దీన్, బుచ్చిరెడ్డి, నరేష్, బాలయ్య, శ్రీనివాస్, కొత్తపల్లి రామాగౌడ్, రాములు, సంతోష్, నాంపల్లి, శ్రీనివాస్, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## శ్రీ శివ భక్త మార్కెండేయ దేవాలయ నిర్మాణానికి సిమెంట్ విరాళం



దాత ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్‌ను సత్కరిస్తున్న దృశ్యం

**నర్సాపూర్, అగస్టు 17.ప్రభాతవార్త:** మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ శివభక్త మార్కెండేయ దేవాలయ నిర్మాణానికి గాను ప్రముఖ సంఘ సేవకులు శివ్వంపేట మండల బిఆర్ఎస్ పార్టీ కోశాధికారి బండారి గంగాధర్ 25 సంచుల సిమెంట్ ను విరాళంగా ఇచ్చినట్లు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ మేరకు శ్రీ శివభక్త మార్కెండేయ దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు ఈ గుడి నిర్మాణానికి సహాయం చేయాలని కోరగా స్పందించిన దాత ప్రముఖ సంఘ సేవకులు శివ్వంపేట మండల బిఆర్ఎస్ పార్టీ కోశాధికారి బండారి గంగాధర్ తన వంంతు సహాయంగా ఈ సిమెంట్ ను విరాళంగా ఇస్తున్నానని తెలిపారన్నారు. ఈమేరకు ఈ దేవాలయ నిర్మాణానికి విరాళం అందించిన దాత బండారి గంగాధర్ ను శాలూవాతో ఘనంగా సన్మానించడం జరిగింది. దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు ప్రభాకర్, సహదేవ్, పెంటేశ్, అశోక్, బిక్షపతి, పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని విజయవంతం చేయండి

**కొల్చారం, ఆగస్టు17 ప్రభాతవార్త:** సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని విజయవంతం చేయాలని మండల గౌడ సంఘం అధ్యక్షులు నాయిని వెంకట్‌గౌడ్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. మండల కేంద్రమైన కొల్చారం నుండి మెదక్ వరకు నిర్వహించే బైక్ ర్యాలీలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని తెలిపారు. బహుజన వీరుడు, బడుగు బలహీన వర్గాల పోరాట యోధులు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు కొల్చారంలో పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, మెదక్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు.



రైతులతో మాట్లాడుతున్న దృశ్యం

## హెచ్ఎండీఏ భూ సర్వేతో ఆగిన రైతు గుండె

### -తహశీల్దార్ కార్యాలయం వద్ద రైతుల ఆందోళన

**పెద్దశంకరంపేట, ఆగష్టు 17, ప్రభాతవార్త:** పెద్దశంకరంపేట పట్టణ శివారులో గత ఏడాది హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ)కి 217 సర్వే నెంబర్ 257 ఎకరాల 18 గుంటల భూమిలో 85 ఎకరాల సాగుకు పనికి రాని భూమిని అభివృద్ధి కోసం రెవెన్యూ అధికారులు అప్పగించారు. ఈ భూమి విషయంలో గత కొంతకాలంగా రైతుల్లో ఆందోళన నెలకొంది. ఈ భూమిని సర్వే చేపట్టేందుకు బుధవారం హెచ్ఎండీఏ అధికారులు వచ్చి పలు చోట్ల హద్దులను గుర్తించి జెండాలను పాతారు. ఈ భూమిని ఆనుకొని గత 70 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న చుట్టుప్రక్కల రైతులు సర్వే సక్రమంగా చేపట్టకుండా తమ భూముల్లో హద్దులు పాతారని వారు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్దకు గురువారం ఉదయం చేరుకొని ఆందోళన చేపట్టారు. 217 సర్వే నెంబర్‌లో ఉన్న మొత్తం భూమిని హెచ్ఎండీఏ అధికారులు తీసుకుంటారనే ఆందోళన వారిలో నెలకొంది. దీంతో వారికి ఈ విషయంపై తహశీల్దార్ గ్రేస్‌బాయి, ఎస్ఐ బాలరాజు, ఎంపీపీ జంగం శ్రీనివాస్, ఎంపీటీసీ వీణ సుభాష్‌గౌడ్ వారికి నచ్చజెప్పారు. రైతులు సాగు చేసుకుంటున్న అసైన్డ్ భూముల విషయంపై ఉన్నతాధికారులకు, జిల్లా కలెక్టర్‌కు నివేదించి వారికి న్యాయం చేస్తామని ఈ సందర్భంగా వారు రైతులకు హామీ ఇచ్చారు.

### ఆందోళనతో ఆగి రైతు గుండె...

పెద్దశంకరంపేటకు చెందిన దగ్గరి నారాయణ (75)కు పట్టణ శివారులో భూమి ఉంది. ఇందులో అతడి తమ్ముడికి కూడా కలిపి 3 ఎకరాల అసైన్డ్ భూమి ఉన్నట్లు కుటుంబీకులు తెలిపారు. బుధవారం హెచ్ఎండీఏ అధికారులు సర్వే చేసి హద్దులు పాతారనే సమాచారం తెలియడంతో భూమి ఎక్కడ పోతుందోనని ఆందోళనతో గురువారం తెల్లవారు జామున నారాయణ గుండెపోటుకు గురై మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నారాయణకు భార్యతో పాటు ముగ్గురు కుమారులు ఉన్నారు.

## అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలి

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అద్దెలి రవీందర్



తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

**అమీన్‌పూర్, ఆగస్టు17 ప్రభాతవార్త:** బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి పిలుపు మేరకు అర్హులైన పేద కుటుంబాలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని బీజేపీ అమీన్‌పూర్ పట్టణ అధ్యక్షులు ఆగారెడ్డి ఆధ్వర్యంలో అమీన్‌పూర్ తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అద్దెలి రవీందర్ హాజరై ధర్నాలో పాల్గొన్నారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులన పేద కుటుంబాలకు గతంలో ఇచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ మేరకు పటాన్‌చెరు నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్‌రూం ఇల్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గడిచిన తొమ్మిది ఏళ్లలో ఏ ఒక్కరికి డబుల్ బెడ్‌రూం ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదని ఆయన ఎద్దేవా చేశారు. మళ్లీ ఎలక్షన్లు వస్తున్నాయి కాబట్టి డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తామని, దళితబంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు అంటూ ఉచిత హామీలు ఇస్తూ ప్రజలను మభ్యపెట్టడం జరుగుతుందని తెలిపారు. గతంలో ఆంధ్ర పాలకుల వల్ల రాష్ట్రం అభివృద్ధి చెందడం లేదని, తెలంగాణ ప్రాంతానికి అన్యాయం జరుగుతుందని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ వచ్చాక బంగారు తెలంగాణ సాధించామని చెప్పిన ముఖ్యమంత్రి తొమ్మిది సంవత్సరాలు గుడుస్తున్నా బంగారు తెలంగాణ ఎక్కడ ఉందని ప్రశినసంచారు. గతంలో ఏ ముఖ్యమంత్రి భూములు అమ్మడం జరగలేదని, ముఖ్యమంత్రి కేసీఆర్ భూములను అమ్మేసి రానున్న ఎన్నికల్లో డుబ్బులు ఖర్చు చేసి గెలవాలని చూస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. రానున్న ఎన్నికల్లో మోడీ నాయకత్వంలో కేంద్రంలో, రాష్ట్రంలో కాషాయ జెండా ఎగురవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రమేష్, కోశాధికారి బసవరాజు, ఉపాధ్యక్షురాలు రమాదేవి, ఓబీసీ మోర్చా అధ్యక్షులు అనిల్ చారి, మైనార్టీ మోర్చా అధ్యక్షులు అబ్దుల్, ఉపాధ్యక్షులు జ్ఞానేశ్వర్, బీజేపీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



డిప్యూటీ తహశీల్దార్ ఆదర్శకుమార్‌కు వినతి పత్రం ఇస్తున్న దృశ్యం

## ప్రజా వ్యతిరేక విధానాలను అలంభిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

### బిజెపి అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్

**నర్సాపూర్, అగస్టు 17.ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా ప్రజా వ్యతిరేక విదానాలను అవలంబిస్తుందని నర్సాపూర్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్ అన్నారు. బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు గురువారం నర్సాపూర్ పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట నర్సాపూర్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్ అధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి 9 సంవత్సరాలు పూర్తయినా ఇప్పటి వరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వక పోవడం సిగ్గు చేటని ఆయన ఎద్దేవా చేశారు. ప్రతి దళితుడికి దళిత బంధు ఇవ్వడం తో పాటు బిసి బంధు కూడ ఇవ్వాలని పేర్కొన్నారు రైతులకు బ్యాంక్ పంట రుణం లో వడ్డీ తో పాటు మొత్తం రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఇండ్లు లేని ప్రతి పేదవాడికి గృహలక్ష్మి పథకం క్రింద ఇండ్లు మంజూరు చేయాలని అదేవిదంగా ప్రభుత్వ పాఠశాలల్లో, వసతి గృహాల్లో నాణ్యమైన భోజనం అందించాలన్నారు.అనంతరం మండల డిప్యూటీ తహశీల్దార్ ఆదర్శకుమార్ కు బిజెపి నాయకులు ఒక వినతి పత్రం సమర్పించారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు పెద్ద రమేశ్‌గౌడ్, కౌన్సిలర్ రాజెందర్,అనిల్, ప్రేమ్‌కుమార్,ఆంజనేయులు, గుండం శంకర్, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయ్ పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాలకు తరలి రావాలి

### మెదక్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు అశోక్‌గౌడ్

**నర్సాపూర్, అగస్టు 17.ప్రభాతవార్త:.**
నేడు శుక్రవారం నర్సాపూర్ పట్టణంలో నిర్వహిస్తున్న గౌడ జనుల ఆరాధ్యదైవమైన సర్దార్ సర్వాయ్ పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాలకు గౌడ కులస్తులు అధిక సంఖ్యలో తరిలి రావాలని మెదక్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు దుర్గప్పగారి అశోక్‌గౌడ్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ సంగారెడ్డి ప్రధాన రోడ్డులోని సర్దార్ సర్వాయ్ పాపాన్నగౌడ్ విగ్రహం వద్ద ఆయన జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని ఈ జయంతి ఉత్సవాలకు ఉమ్మడి మెదక్ జిల్లా నలు మూలలనుండి గౌడ కులస్తులు అధిక సంఖ్యలో తరిలి రావాలన్నారు.జిల్లా వ్యాప్తంగా ప్రతి మండలంలో,ప్రతి గ్రామంలో, ప్రతి వాడవాడలో, సర్దార్ సర్వాయ్ పాపన్నగౌడ్ చేసిన సేవలను స్మరించుకొని ఆయన జయంతి ఉత్సవాలను జరుపుకోవాలన్నారు. గౌడ జనులతో పాటు కులాలకతీతంగా పెద్ద ఎత్తన జయంతి ఉత్సవాలను జరుపుకోవాలని అదేవిదంగా నర్సాపూర్ లో జరిగే ఉత్సవాలకు రావాలని మెదక్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు దుర్గప్పగారి అశోక్‌గౌడ్ కోరారు.

## కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేద్దాం

**మిరుదొడ్డి, అగస్టు 17, ప్రభాతవార్త :** అక్బర్‌పేట-భూంపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్కపల్లి బాల్‌నర్సాగౌడ్, ఉపాధ్యక్షులు గజబీంకర్ అశోక్ అధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. మోతే కాంగ్రెస్ పార్టీ గ్రామ నూతన అధ్యక్షులుగా దుంపగడ్డ కుమారస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా మేటి ఎల్లం, ప్రధాన కార్యదర్శిగా దేవని యాదగిరిలను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తరుణ్,సత్తయ్య, కర్ణకర్, సత్తయ్య, శ్రీనివాస్‌రెడ్డి, సత్యగౌడ్, లక్ష్మీ, సుధాకర్‌రెడ్డి, స్వామి యాదవ్, మహమ్మద్ నజీర్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు సంక్షేమ పథకాలు అందించాలి

**మిరుదొడ్డి, అగస్టు 17, ప్రభాతవార్త :** బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అదేశాల మేరకు బిజెపి మండల శాఖ అధ్వర్యంలో గురువారం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ కార్యాలయంలో అందజేశారు. అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు అందించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్ళిస్తుందన్నారు. అర్హులకు ప్రభుత్వ పథకాలు అందించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దేవరాజు, రోశయ్య, స్వామి, ఎల్లం, సదానందంరెడ్డి, నారాయణరెడ్డి, రాజు, రమేష్, శ్రీనివాస్, జ్ఞానేశ్వర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టిజెఎస్ నుంచి బిఆర్ఎస్‌లో చేరిక



బిఆర్ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంపి ప్రభాకర్‌రెడ్డి

**తొగుట, అగస్టు 17, ప్రభాతవార్త :** రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బిఆర్ఎస్‌కు అండగా నిలువాలని మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పెద్దమాసాన్‌పల్లికి చెందిన తెలంగాణ జన సమితి జిల్లా కో-కన్వీనర్ ఐలాపురం అనిల్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డితో పాటు లింగాపూర్‌కు చెందిన ప్రకాష్, సంజీవ్,రాజు, స్వామి, దాసు, రాజులతో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎంపి ప్రభాకర్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. అనంతరం అయన మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం బిఆర్ఎస్ సర్కారుతోనే సాధ్యమవుతుందన్నారు. ముచ్చటగా మూడో సారి బిఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు జీడిపల్లి రాంరెడ్డి, బాసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, దోమల కొమురయ్య, కంది రాంరెడ్డి, శ్రీశైలం, మంగ యాదగిరి, నంట పరమేశ్వర్‌రెడ్డి, బండారు రమేష్‌గౌడ్, కొల శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### ఐఎంఎ సిఎంఇ ప్రోగ్రామ్

బిఎఎస్ఎఫ్ ఇండియా లిమిటెడ్ నేషనల్ పాయిజన్స్ ఇన్ఫర్మేషన్ సెంటర్ 360 మందికి పైగా డాక్టర్లు, వైద్య విద్యార్థులకు ప్రత్యేకంగా వర్చువల్ కంటిన్యూడ్ మెడికల్ ఎడ్యుకేషన్ (సిఎంఇ) ప్రోగ్రామ్‌ను నిర్వహించింది. ఆమోదించిన ప్రోటో కాల్స్ ప్రకారం ప్రోటోకాల్స్ నిర్ధారణ చికిత్సపై రిఫ్రెషర్ ఇవ్వడం ప్రమాదవశాత్తు కలిగిన వ్యవసాయ రసాయన పాయి జనింగ్ సంఘటనలను సంభాళించడం అదుపు చేయడంపై వైద్యసామాజానికి సపోర్టుచేయడం శిక్షణలక్ష్యం. వ్యవసాయం దాని అనుబంధరంగాలతో కలుపుకుని భారతదేశంలో జీవనోపాధికి అతిపెద్ద మూలాధారం.